అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ధర్మపురి అభివృద్ధి బాధ్యత నాదే పుష్కరాల పనులకు నిధులు విడుదల చేయించి పనులు ప్రారంభించాం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక


ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం | 17 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 11



అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు ఉచిత సహాయక ఉపకరణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రారంభించిన. మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) దివ్యాంగులు, వయోవృద్ధులు ఆత్మగౌరవంతో, స్వయంగా తమ పనులు చేసుకుంటూ జీవించేందుకు అవసరమైన సహాయక ఉపకరణాలను ఉచితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులు, వృద్ధులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ కోసం అలింకో సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను సైదాపూర్ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అలింకో సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, హుస్నాబాద్ నియోజకవర్గంలోని

మిగతా 2 లో...

పేదలకు రూ.5 లక్షల బీమా



- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబర్, 16: ప్రజాజ్యోతి. సోమవారం వేములవాడ పట్టణం లో వేములవాడ అర్బన్ మండలం చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మంజూరు పత్రాలను అందజేశారు.. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. మనిషికి రెండు కళ్లల అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో, ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన పేదలకు కొత్తగా 8,052 పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు ఆది శ్రీనివాస్ వెల్లడించారు.వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా

పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేటలో

మిగతా 2 లో...

అర్ధరాత్రి వేళ ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తికి పోలీసుల అండ

- బ్యాలెన్స్ లేకున్నా 112కు కాల్ తక్షణమే స్పందించి ప్రాణాపాయం నుంచి రక్షించిన కానిస్టేబుల్ సంపత్
- కానిస్టేబుల్ సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బుగ్గారం నవంబర్ 16 (ప్రజాజ్యోతి): ఆపదలో ఉన్న వారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరోసారి నిరూపించారు బుగ్గారం పోలీస్‌స్టేషన్‌కు చెందిన బూకోట్ కానిస్టేబుల్ సంపత్. అర్ధరాత్రి వేళ రోడ్డు ప్రమాదంలో చిక్కుకుని సహాయం కోసం ఎదురుచూస్తున్న వ్యక్తికి సకాలంలో స్పందించి అండగా నిలిచారు. బాధితుడి మొబైల్‌లో సాధారణ కాలింగ్ బ్యాలెన్స్ లేకపోయినా అత్యవసర సేవలైన 112కు ఫోన్ చేసి సమాచారం అందించడంతో



మిగతా 2 లో...

అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లి నవంబర్ 16: (ప్రజాజ్యోతి) తంగళ్లపల్లి మండలంలోని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్లపల్లి మండలంలోని లబ్ధిదారులకు పెన్షన్ అర్హత మంజూరు పత్రాలను తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో సోమవారం పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు నుంచి ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు. ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీక



రించామని, ఆయా దరఖాస్తులను అధికారులు

మిగతా 2 లో...

పేదలకు రూ.5 లక్షల బీమా



(మొదటి పేజీ తరువాయి...)

ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు కలిగిన అర్హులైన పేద కుటుంబాలకు కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో రూ.5 లక్షల జీవిత బీమా అందించాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన బీమా భరోసాను భూమిలేని నిరుపేద కుటుంబాలకు సైతం విస్తరించాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ పెద్దల వివరాలు సేకరించి అర్హుల పేర్లను నమోదు చేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి...)

విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. పెన్షన్ తీసుకునే వారిలో పనిచేసేంత ఆరోగ్యంగా ఉన్నవారు ఏదైనా ఆదాయం వచ్చే పనులు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా మొత్తం 8,209, తంగళ్లపల్లి మండలంలో 802 నూతన పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేశామని వెల్లడించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు త్వరలో ఇస్తామని, డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల విలువైన బీమా వర్తిస్తుందని, అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని, ఒక నెల రోజుల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

► గోదావరిఖని ఏసీపీ మడత రమేష్



మంథని, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): దళితులు, గిరిజనులపై అక్రమాలకు పాల్పడేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు శాంతిని, చట్టబద్ధతను కాపాడాలని గోదావరిఖని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్ తెలిపారు. సోమవారం మంథని పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వెల్లడించిన వివరాలు ప్రకారం.. మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి అభిరామ్ తండ్రి కన్నూరి రాజబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మంథని పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ చట్టం, 1989 కింద కేసు నమోదు చేసి నిందితుడు పోరెడ్డి తిరుపతి రెడ్డి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ నెల 08న మంథని ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీ సమీపంలో జరిగిన సంఘటనకు సంబంధించినది. నిందితుడు పోరెడ్డి తిరుపతి రెడ్డి ఫిర్యాదుదారు అతని కుటుంబ సభ్యులను కులం పేరుతో అసభ్యకరంగా దూషించి, ప్రాణ హాని కలిగించే విధంగా బెదిరించినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. కేసు నమోదు అయినప్పటి నుండి నిందితుడు పరారీలో ఉండడంతో మంథని పోలీసులు ప్రత్యేక బృందాలతో నిందితుడి కోసం నిరంతరం గాలిస్తూ వచ్చారు. నమ్మకమైన సమాచారం మేరకు రామగుండం బి పవర్ హౌస్, టర్నింగ్ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు కరీంనగర్ నుండి మంచిర్యాల్ వైపు పారిపోతున్న నిందితుడు పోరెడ్డి తిరుపతి రెడ్డిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు ఉపయోగించిన వాహనాన్ని సీజ్ తిరుపతి రెడ్డిని మంథని జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ నిందితుడికి 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించగా తిరుపతి రెడ్డిని కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు ఉచిత సహాయక ఉపకరణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

ఏడు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అర్హులైన దివ్యాంగులు, వృద్ధులందరినీ గుర్తించి వారికి అవసరమైన పరికరాలను ఉచితంగా అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరాన్ని బట్టి కృత్రిమ కాళ్లు, చేతులు, వినికిడి యంత్రాలు, వీల్‌చైర్లు, మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు, చంకకర్రలు, చేతికర్రలు తదితర సహాయక ఉపకరణాలను అందజేస్తామని వెల్లడించారు. అర్హత ఉన్నఒక్కరు కూడా ప్రభుత్వ సహాయానికి దూరం కాకూడదని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లోని ప్రతి అర్హుడిని గుర్తించాలని సూచించారు. వైద్యశిబిరాలకు తీసుకురావడం నుంచి పరీక్షలు పూర్తయిన అనంతరం తిరిగి గ్రామాలకు చేర్చే వరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఐదు వేల మందికి పైగా కొత్త పెన్షన్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అర్హత ఉండి పెన్షన్ పొందని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులందరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. 360 డిగ్రీల వెరిఫికేషన్ ద్వారా రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన పెన్షన్లు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పెన్షన్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసే దళారులను నమ్మవద్దని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు: కలెక్టర్ చిత్రా మిశ్రా

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ చేయూత పథకం లబ్ధిదారులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల వివరాల నమోదు, స్క్రీనింగ్ ప్రక్రియ సులభతరం చేసేందుకు ప్రత్యేకంగా EDM సాంకేతిక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆధార్ కార్డు లేదా సదరం సర్టిఫికెట్ అందుబాటులో లేని వారికి వాట్సాప్ ద్వారా వాటి ప్రింట్ పొందే సౌకర్యం కల్పించామని తెలిపారు. వివిధ కౌంటర్లవద్ద అధికారులు అందుబాటులో ఉండి లబ్ధిదారులకు సహకరిస్తారని చెప్పారు. ప్రస్తుత శాంక్షన్ జాబితా అనంతరం డిసెంబర్‌లో రెండో విడతగా దశలవారీగా వెరిఫికేషన్ నిర్వహిస్తామని వెల్లడించారు. ఎంపీడీవో స్థాయిలో తిరస్కరణకు గురైన దరఖాస్తులపై డీఆర్‌డీఓ స్థాయిలో అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే సుమారు 14 వేల మంది దరఖాస్తుదారులు స్క్రీనింగ్ పూర్తి చేసి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. కొత్త దరఖాస్తులతో పాటు గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. డీఆర్‌డీఓ, ఏసీఎల్, కలెక్టర్ స్థాయిల్లో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, పి ఎ సి ఎస్ చైర్మన్లు, కొత్త తిరుపతిరెడ్డి, పంతంగి రవీందర్, సర్పంచ్‌లు, కదిరే రమేష్, వీరమల్ల తిరుపతిరెడ్డి, వేముల శ్రీకాంత్, రాయిశెట్టి చంద్రయ్య, ఉడిగె విజయ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు వృద్ధులు వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

బుగ్గారం నవంబర్ 16(ప్రజాజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన నూతన చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు చెందిన 165 మంది నూతన పింఛనుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన వారికి



కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు వాటి ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. సామాజిక భద్రతలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులకు చేయూత పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం పింఛన్లు మంజూరు కాని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ధర్మపురి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

ధర్మపురి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి తెలిపారు. పుష్కరాల అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయించి పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. పట్టణంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చి ధర్మపురిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రసూనాంబ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రఘువరన్, ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, వైస్ చైర్మన్ రామన్న, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, నూతన పింఛనుదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వేళ ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తికి పోలీసుల అండ

(మొదటి పేజీ తరువాయి...)

పోలీసులు వెంటనే స్పందించి అతడిని సురక్షితంగా రక్షించారు. కానిస్టేబుల్ సంపత్ చూపిన సమయస్ఫూర్తి, విధి నిర్వహణ పట్ల నిబద్ధతను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే.. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వేముల సాయికుమార్ మద్దునూర్ గ్రామం నుంచి తన కారులో స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో మద్దునూర్ గ్రామ శివారులో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గోతిలో పడిపోయింది. అర్ధరాత్రి సమయం కావడంతో ఆ ప్రాంతంలో జనసంచారం లేకపోవడంతో బాధితుడు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాడు. ప్రమాదం నుంచి బయటపడేందుకు, తన బంధువులకు సమాచారం అందించేందుకు ప్రయత్నించినప్పటికీ మొబైల్‌లో కాలింగ్ బ్యాలెన్స్ లేకపోవడంతో సాధారణ ఫోన్ కాల్ చేయలేకపోయాడు. అయితే అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 112కు ఫోన్ చేయవచ్చన్న విషయాన్ని గుర్తించిన సాయికుమార్ వెంటనే డయల్ 112కు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న బుగ్గారం పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్లూకోట్ కానిస్టేబుల్ సంపత్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రమాద స్థలానికి చేరుకున్నారు. గోతిలో పడిన కారులో ఉన్న సాయికుమార్‌ను గుర్తించి, అవసరమైన తక్షణ సహాయం అందించి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అర్ధరాత్రి వేళ నిర్మానుష్య ప్రాంతంలోనూ అప్రమత్తంగా వ్యవహరించి బాధితుడికి అండగా నిలవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ స్పందిస్తూ.. ప్రజల భద్రత, ప్రాణరక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారి నుంచి సమాచారం అందిన వెంటనే స్పందించి సహాయం అందించడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. ప్రమాద సమయంలో బాధితుడికి భరోసా కల్పిస్తూ, తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన కానిస్టేబుల్ సంపత్‌ను అభినందించారు.

అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయండి

రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. మొబైల్‌లో సాధారణ కాలింగ్ బ్యాలెన్స్ లేకున్నా అత్యవసర సేవల కోసం 112ను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి వీలైనంత త్వరగా సహాయం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

- 58 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేసిన ఆది శ్రీనివాస్



వేములవాడ, నవంబర్,16 ప్రజాజ్యోతి : ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుంటూ అర్హులైన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు అనారోగ్యంతో హాస్పిటల్ లో జాయిన్ అయిన వారికి ఎల్ఓసీలను అందజేస్తూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించడం ద్వారా వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని,ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోలేని కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజల ఆరోగ్యం వారి సంక్షేమమే లక్ష్యంగా బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వము ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక వరం లాంటిదని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోఆప్షన్ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సగరుల సమస్యలు పరిష్కరించాలి

- బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి
- ప్రభుత్వ పనుల్లో సగరులకు 15 నుంచి 20 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సగర సంఘం నాయకులు



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 16, ప్రజాజ్యోతి: సగరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షుడు కనుకుల మొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సగరులను ప్రస్తుతం బీసీ–డీ నుంచి బీసీ–ఏ కేటగిరీలోకి మార్చాలని కోరారు. బీసీ–డీ కేటగిరీలో తగిన రిజర్వేషన్ ప్రయోజనాలు లభించకపోవడంతో సగర విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, పదో తరగతి తర్వాత చదువును కొనసాగించలేక చాలామంది మధ్యలోనే విద్యను నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో తగిన అవకాశాలు కల్పించాలంటే సగరులను బీసీ–ఏలోకి మార్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ టెండర్లలో సగరులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 59 జీవో ప్రకారం ప్రభుత్వ పనుల టెండర్లలో ఇతర వర్గాల వారికే అధికంగా అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 59 జీవోను సవరించి, సగరులకు ప్రభుత్వ పనుల్లో 15 నుంచి 20 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 1986లో మురళీధర్ కమిషన్ నివేదికలో సగరులను బీసీల్లో అత్యంత వెనుకబడిన కులంగా గుర్తించిన అంశాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సగరుల సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని సగర సంఘం కోశాధికారి అంకల్ల రాజా మొగిలి, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, కోశాధికారి దేవుని తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎంజాల సదానందం ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు. అలాగే చిలకలపల్లి కొమురయ్య, చిలుకపల్లి స్వామి, రాఘవాపురం అధ్యక్షుడు గాండ్ల సదయ్య, రామయ్యపల్లి అధ్యక్షుడు ఎంజాల రమేష్, కమాన్‌పూర్ అధ్యక్షుడు రెవెల్లి శంకర్, కూనారం అధ్యక్షుడు కఠినపెల్లి గణేష్, పోతుల కుమార్, కొల్లూరి సుధాకర్,కొల్లూరి విజేందర్,సుతారి శంకర్,పొలంపల్లి గంగరాజు, గుంటి సదయ్య, కానుగంటి సదయ్య, చిదురాల నరసింహస్వామి, తడిశెట్టి రాజు, జానుగామ సదయ్య, గుంటి ఓదెలు, కనుకుల కిష్టయ్య, చిన్న కల్వల ఉప్పరి పల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మానవీయ, నైతిక విలువలు ఎంతో అవసరం

♦ ఎంఈఓ కృష్ణహరి



ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి): విద్యార్థి దశ నుంచే మానవీయ విలువలు, నైతిక విలువలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి (ఎంఈఓ) కృష్ణహరి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో నితిత్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బేసిక్ వాల్యూస్, హ్యూమన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణహరి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు మానవీయ, నైతిక విలువలను నేర్పించడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు మానవీయ విలువలను కలిగి ఉండాలని, అప్పుడే సమాజంలో పరస్పర గౌరవం, బాధ్యత, సేవాభావం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి నడవడిక, వ్యక్తిత్వ వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. మండలంలో ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫరహానా విద్యార్థులకు మానవీయ, నైతిక విలువలపై సుదీర్ఘంగా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అవినాష్,నిరంజన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, సదానందం, రమా మనోహర్ రావు, బాలయ్య, భాస్కర్ రెడ్డి రమేష్, పద్మజ, మంజుల బాబు చంద్రయ్య అక్బర్ షరీఫ్ సంధ్యారాణితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భీమేశ్వర ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ డీఎస్పీ

వేములవాడ,నవంబర్,16:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆదేశాల మేరకు,వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ఆలయ పరిసరాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ ఈవో రమాదేవితో డీఎస్పీ మాట్లాడారు.భద్రత కోసం అదనపు పోలీసు బలగాలు ఏమైనా అవసరమా అని ఆరా తీయడంతో పాటు, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలించారు.



రాచర్ల గొల్లపల్లిలో చెక్కుల పంపిణీ



ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లికేషన్ చేసుకున్న వారికి సోమవారం రోజు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది చేపూరి కౌసల్య 10500 అందే పోచమ్మ 48500 దొంతి మల్లికార్జున 20000 దాసరపు మహేష్ 17,000 గొర్రె సత్తవ్వ 60000 వంగల వెంకటరెడ్డి 33000 కుసుమతి 40000 కలోజా సిద్దప్ప 60000 అందే రాజవ్వ 10500 పాశం నాగిరెడ్డి 60000 మొత్తం పదిమంది లబ్ధిదారులకు 3 లక్షల 59 వేల 500 రూపాయలు విలువగల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం కు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది, కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, అందే దేవరాజ్, మర్రి నారాయణరెడ్డి, గోగురి శ్రీనివాస్ రెడ్డి,ముచ్చస్కె లాబ్, అందే బాబయ్య, కొండ నరసయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల రిబ్బన్ కటింగ్‌పై విమర్శలు హాస్యాస్పదం

- రైతులకు బయట మార్కెట్లోనే అధిక ధర
- రైతులను ఆందోళనకు గురిచేయడం తగదు
- జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి



ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో: రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం, రిబ్బన్ కటింగ్ లపై సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కంటే బయట మార్కెట్లో అధిక ధర లభిస్తుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులకు మంచి గిరాకీ, అధిక ధర లభిస్తున్న తరుణంలో కొందరు ప్రతిపక్ష నాయకులు లేనిపోని విమర్శలు చేస్తూ రైతులను అయోమయానికి, ఆందోళనకు గురిచేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.రైతులు ఎవరి మాటలు నమ్మి అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉందని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బయట మార్కెట్లో ప్రభుత్వ మద్దతు ధర కంటే అధిక ధర లభిస్తే రైతులు అక్కడ విక్రయించుకోవచ్చని, కొనుగోలు కేంద్రాల ద్వారా కూడా ధాన్యం సేకరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. రైతుల పక్షాన నిలిచే తమది రైతు ప్రభుత్వమని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి



చొప్పదండి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించి సేవలను వినియోగించుకోవాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ సరిత అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం 14 అంగన్వాడి కేంద్రాలకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో తల్లులు సౌకర్యాలు వినియోగించుకోవాలని, పిల్లలకు బాలామృతం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ భద్రేశం, వైస్ చైర్ పర్సన్ మానస, సిడిపిఓ నర్సింగ రాణి, సూపర్వైజర్లు సుధారాణి, మస్రత్ పాల్గొన్నారు.

భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్ల బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- రూ.2.50 లక్షల విరాళం



జమ్మికుంట, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) వీణవంక మండలం రెడ్డిపల్లి, ఆమ్లెట్ గ్రామాల పరిధిలోని అచ్చంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన శ్రీ భూలక్షి , మహాలక్షి అమ్మవార్ల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గ్రామాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా మొత్తం రూ.2.50 లక్షల విరాళాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపై భూలక్షి , మహాలక్షి అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా, సంతోషంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు గ్రామాల్లో భక్తి భావాన్ని, ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు.

23వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

- లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ (దిలీప్)



జమ్మికుంట, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) జమ్మికుంట పట్టణ పరిధిలోని 23వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వార్డుకు చెందిన తాళ్ల అరుణ–రమేష్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులైన అరుణ–రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నూతన గృహ నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరగా పూర్తిచేసుకొని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మంద రాజేష్, సంజయ్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన కేటీఆర్

ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనంతరం ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వడ్నాల నరసయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కొద్దిసేపు ఆయనతో మాట్లాడి ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ భేటీలో తిమ్మాపూర్ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు మేగి నరసయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి, రవి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.



అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పది

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన సేవా సమితి భవనాన్ని ప్రారంభించిన విప్





వేములవాడ,నవంబర్,16ప్రజాజ్యోతి : దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి వచ్చే అయ్యప్ప మాలాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజనం, అల్పాహార వసతులు కల్పించడమే లక్ష్యంగా అయ్యప్ప అన్నదాన సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణంపూర్తి చేసుకున్న అన్నదాన భవన ప్రారంభ కార్యక్రమంలో విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులకు ప్రతి ఏటా ఉచితంగా భోజన ప్రసాదం అందించడంతో పాటు, లోకకళ్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ఇతర జిల్లాలు, తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి కూడా అయ్యప్ప భక్తులు రాజన్న దర్శనానికి వస్తుంటారని తెలిపారు. అలాంటి భక్తులకు నిరంతరాయంగా అన్నదానం, అల్పాహార సేవలు అందించేందుకు సుమారు 60 మంది అయ్యప్ప భక్తులు ఒక ట్రస్ట్‌గా ఏర్పడి, కొన్నేళ్లుగా అద్దె భవనంలో సేవలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు..

అయ్యప్ప అన్నదాన సేవా సమితి సభ్యులు సొంత భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వపరంగా స్థలం కేటాయించాలని కోరగా, వారి సేవా సంకల్పాన్ని గుర్తించి ప్రభుత్వం తరపున స్థలం కేటాయించడం జరిగిందన్నారు.దాతల సహకారంతో సొంత భవనాన్ని నిర్మించుకొని భవిష్యత్తులో మరింత విస్తృతంగా అన్నదాన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులందరికీ పేరు పేరునా అభినందనలు తెలిపారు.నుమారు 20 సంవత్సరాల క్రితం తాను దేవస్థానం చైర్మన్‌గా ఉన్న సమయంలో శివమాల ధరించిన భక్తులకు అన్నదానం, అల్పాహారం అందించేందుకు శివ సేవా సమితికి కూడా ప్రభుత్వ స్థలం కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. భక్తులకు సేవ చేయడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించడం మన సనాతన ధర్మంలో ఎంతో విశిష్టమైనవని అన్నారు.అన్ని దానాల్లో అన్నదానం అత్యంత పవిత్రమైనదని, ముఖ్యంగా దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు భోజన వసతి కల్పించడం ఎంతో పుణ్యప్రదమైన సేవ అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భక్తులకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, పరిశుభ్రమైన వాతావరణంలో సేవలు అందించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలు మరింతగా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రాచీన ఆలయాల అభివృద్ధి, జీర్ణోద్ధరణ, విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీర ప్రాంతంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందన్నారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సుమారు రూ.250 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాబోయే గోదావరి పుష్కరాల కంటే ముందే ఆలయ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.వేములవాడలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదం, వసతి సౌకర్యాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.శివరాత్రి సహా వివిధ పర్వదినాల్లో వేములవాడకు వచ్చే వేలాది మంది భక్తులకు సేవా సమితులు, దాతలు స్వచ్ఛందంగా అన్నదానం, అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అయ్యప్ప అన్నదాన సేవా సమితి చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు..

పల్లిమక్త పాఠశాలకు ఆరు నూతన తరగతి గదులు, వంటగది మంజూరుకు కలెక్టర్ హామీ

- బాలల ప్రత్యేక ప్రజావాణిలో పాఠశాల సమస్యలను వివరించిన సర్పంచ్ జిన్న అనూష – అనిల్ కుమార్





కోనరావుపేట,నవంబర్. 16(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జిన్న అనూష – అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం నిర్వహించిన బాలల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పల్లిమక్త గ్రామ సర్పంచ్ జిన్న అనూష – అనిల్ కుమార్, ఉపసర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మోకనపల్లి బాలరాజు, జాగిరి ఆనందం, విద్యార్థుల తల్లిదండ్రులు మీనయ్య, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌తో పాటు పది మంది విద్యార్థులు కలెక్టరేట్‌కు వెళ్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లిమక్త ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 93 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా తరగతి గదులు లేకపోవడంతో బోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో ఉన్న మూడు తరగతి గదుల్లో రెండు గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, అవి విద్యార్థుల వినియోగానికి అనుకూలంగా లేవని వివరించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరుకున్న గదులను తొలగించి, వాటి స్థానంలో ఆరు నూతన తరగతి గదులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న వంటగది కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, వంటగది సౌకర్యం సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేందుకు వీలుగా నూతన వంటగదిని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును, వారి విద్యా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆరు నూతన తరగతి గదులతో పాటు ఆధునిక వంటగదిని కూడా వీలైనంత త్వరగా మంజూరు చేయాలని సర్పంచ్ జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా కోరారు. వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించి, అవసరమైన తరగతి గదులు, నూతన వంటగది మంజూరుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కోతలు మొదలై నెల గడిచినా పత్తాలేని కొనుగోళ్లు





- వరి ధాన్యం కొనుగోళ్ల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ ఆగ్రహం
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాకాలో దళారుల దే హవా
- రైతులకు అండగా నిలవలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య డిమాండ్

చిగురుమామిడి/నవంబర్ 16, ప్రజాజ్యోతి, వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం చిగురుమామిడి మండల కేంద్రం లోని ఐకేపీ సెంటర్‌లో ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ రైతులను పట్టించుకోని ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. వరి కోతలు మొదలైనెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల ముందే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దళారులు యథేచ్ఛగా తూకాలు వేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. కళ్లముందే అన్నదాతలు పెద్ద ఎత్తున నష్టపోతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాకాలోనే దళారుల హవా నడుస్తుండటం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక రైతులు కన్నీరు పెడుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తోందని ధ్వజమెత్తారు. రైతుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు అందినకాడికి దోచుకుంటూ రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. కనీసం రైతులకు అండగా నిలవలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను సజావుగా నడపాలని, దళారుల ఆగడాలను అరికట్టాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ నాయకులు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమండ్ల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన రాజు యాదవ్,కత్తుల రమేష్, బుర్ర తిరుపతి గౌడ్, కలువల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేష్, బెజ్జంకి లక్ష్మణ్, సర్వర్ పాషా, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘంమండల అధ్యక్షుడిగా శ్రీరామోజు రాజ్ కుమార్



చిగురుమామిడి/నవంబర్ 16, ప్రజాజ్యోతి, చిగురు మామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చిగురుమామిడి మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గట్టు ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా పొగాకుల రమేష్, పిల్లి తిరుపతి, కోశాధికారిగా పెసరి శ్రీనివాస్, కార్యదర్శులుగా బాలకృష్ణ మా చారి, బరిగల మధుకర్, నెలిగొండ కిషన్, సోషల్ మీడియా ఇన్చార్జిలుగా రాజ్ కుమార్, పచ్చిమట్ల రాజ్ కుమార్, బిల్లి అనిల్,తో పాటు పలువురిని వివిధ పదవులకు నియమించారు.ఈ సందర్భంగా నవంబర్ 26న కరీంనగర్‌లో నిర్వహించనున్న భారీ బీసీ బహిరంగ సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా యువజన కార్యదర్శి రంగు సంపత్, కొండాపురం సర్పంచ్ మార్క రాజ్ కుమార్ హాజరయ్యారు. బీసీలకు రాజకీయ, ఉద్యోగ రంగాల్లో తగిన వాటా సాధించేందుకు జరుగుతున్న పోరాటంలో భాగంగా నవంబర్ 26న కరీంనగర్‌లో జరిగే బహిరంగ సభకు మండలంలోని బీసీలందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి గందె రమేష్, జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి, సొసైటీ డైరెక్టర్ బొమ్మగాని పరశురాములు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పార్టీ నాయకులు పార్టీతదితరులు పాల్గొన్నారు.

విజ్జన్న క్రికెట్ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్ పోరు

- - రామగుండం X1, ఎజాస్ X1 జట్ల మధ్య ఉత్కంఠభరిత మ్యాచ్
- - టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 16, ప్రజాజ్యోతి: పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న క్రికెట్ టోర్నమెంట్–2026లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. రామగుండం X1, ఎజాస్ X1 (పెద్దపల్లి) జట్లు ఈ మ్యాచ్‌లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. కర్రె నరేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 36జట్లు పాల్గొంటున్నాయి. యువతలో ఐక్యత, స్నేహభావం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మొదటి కార్తీక సోమవారం శోభ.. పోటెత్తిన భక్తులు!



వేములవాడ,నవంబర్,16:ప్రజాజ్యోతి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో మొదటి కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణం, చండీ హోమం, శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతం, కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి. భక్తులు గండ దీపంలో నూనె పోసి, ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్

- ధర్మారంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్



ధర్మారం,నవంబర్16 (ప్రజాజ్యోతి) : ధర్మారం మండల కేంద్రంలో ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్ వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్ కోరారు.

విద్యార్థులు దేశం గర్వించేలా ఎదగాలి

- తహసిల్దార్ డాక్టర్ రాపల్లి రాముడు.



కాల్వశ్రీరాంపూర్. నవంబర్ 16 (ప్రజా జ్యోతి) విద్యార్థులు చదువుతోపాటు. అన్ని రంగాల్లో రాణిస్తూ దేశం గర్వపడేలా ఎదగాలని తహసిల్దార్ డాక్టర్ రాపల్లి రాముడు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని వేద వ్యాస పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. ఇటీవల శ్రీలంకలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ సిల్వర్ బహుమతులు సాధించిన. ధనస్వి. వినూత్న. లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో. పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్. ఆర్ ఐ వినోద్. డైరెక్టర్ గుర్రం దివాకర్. ప్రిన్సిపాల్ కోట సదయ్య. ఉపాధ్యాయులు చింతల దేవామని. ఎం. శ్రీకాంత్ .పి. శ్వేత .డి. స్వాతి. కె. అర్చన. టి .కావ్య. బి .రమ్యశ్రీ. కావ్య. కె .అరుణ. డి. ప్రవంతి. డి .మౌనిక. పి. అంజలి దేవి. అశోక్. క్రాంతి. హరీష్. స్వరూప. రజిత. లతోపాటు. విద్యార్థిని. విద్యార్థులు .తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు అస్తవ్యస్తం : కూలీల ఆగ్రహం

ముత్తారం నవంబర్ 16 (ప్రజాజ్యోతి) ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ కరువై ఉపాధి హామీ పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం 100 రోజుల పనికి 70 మంది కూలీలు రాగా,ఆన్‌లైన్ కావడం లేదనే నెపంతో పేర్లు తీసుకోకుండా అర్ధాంతరంగా ఇంటికి పంపించారని బాధితులు తెలిపారు."ఈరోజు మా కూలి ఎవరు కట్టిస్తారు?" అని కార్యదర్శిని నిలదీశారు. గతంలో కూడా అనుభవం లేని మేట్ల వల్ల హాజరు తప్పడం,కూలి తగ్గడం వంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.మేట్ల నియామకంలో చదువుకున్న వ్యక్తులకు, మహిళలకు,ముఖ్యంగా ఎస్‌హెచ్‌జి మహిళలకు ప్రాధాన్యం ఇస్తే పనులు సక్రమంగా జరుగుతాయని గ్రామస్తులు సూచించారు.మేట్ల నియామకం,మాస్టర్లు,కూలీల ఎంపికలో కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని, సమస్య పరిష్కారం కాకపోవడంతో గతంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన చేపట్టామని కూలీలు గుర్తుచేశారు.ఉన్నతాధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గుడ్ షేపాడు పాఠశాల అభివృద్ధికి తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు రూ.5 వేల ఆర్థిక సహాయం



కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామానికి చెందిన. కీర్తిశేషులు.జిలకర రామస్వామి. జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జిలకర రాకేష్. మండల కేంద్రంలో గల గుడ్ షెఫర్డ్ పాఠశాల అభివృద్ధికి .ఆర్థిక సహాయంగా 5 వేలు రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండె శ్రీనివాస కు సోమవారం రోజున అందజేశారు .ఆర్థిక సహాయం అందజేసిన జిలకర రాకేష్‌ను. గుడ్ షేపాడు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిరివేరి శ్రీనివాస్. వినోద్ .నూనేటి శ్రీనివాస్. రాజేష్ .మాధవి .రజిత. అనిత. భాగ్యలక్ష్మి. సుమ. కీర్తి .రజిత .తదితరులు పాల్గొన్నారు.

దర్యాపూర్ మోడల్ స్కూల్‌లో పీజీటీ-కామర్స్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

- గంటల ప్రాతిపదికన (హెచ్‌బీటీ) తాత్కాలిక నియామకం: ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్

ముత్తారం నవంబర్ 16 (ప్రజా జ్యోతి) ముత్తారం మండలం దర్యాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో ఖాళీగా ఉన్న పీజీటీ–కామర్స్ (PGT–Commerce) పోస్టును గంటల ప్రాతిపదికన (అవర్లీ బేస్డ్ టీచర్ – హెచ్‌బీటీ) భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి గానూ తాత్కాలిక ఒప్పంద ప్రాతిపదికన ఈ నియామకం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎం.కామ్ (M.Com), బీఈడీ (B.Ed) ఉత్తీర్ణత కలిగి ఉండి, 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించే సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటా (రెజ్యూమ్)తో పాటు విద్యార్హతల జిరాక్స్ కాపీలను ఈ నెల 20వ తేదీలోగా కళాశాలలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 20, 21 తేదీల్లో పాఠశాల ప్రాంగణంలో బోధనా నైపుణ్య పరీక్ష (డెమో) నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను నేరుగా సంప్రదించాలని కోరారు.

పెద్దపల్లి జిల్లాలో పెరిక సంఘం రాష్ట్ర నాయకుల సుడిగాలి పర్యటన

- విజయన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.. జిల్లా కార్యవర్గ విస్తరణ
- నిరుద్యోగ యువత కోసం ఉచిత పోలీస్ ఉద్యోగాల ఆన్‌లైన్ కోచింగ్ పోస్టర్ ఆవిష్కరణ
- రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 16, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్రనాయకులు సోమవారం పెద్దపల్లి జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, గౌరవాధ్యక్షుడు మద్దాలింగయ్య, మాజీ అధ్యక్షుడు దాసరి మల్లేశం, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

విజయన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పెద్దపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న విజయన్న క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి 36 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. పెరిక కులానికి చెందిన యువ నాయకుడు కర్రె నరేష్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.

జిల్లా కార్యవర్గ విస్తరణ

రామగిరి మండల కేంద్రంలోని సింగరేణి గెస్ట్‌హౌస్‌లో జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు గుండె మల్లేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొని జిల్లా సంఘం కార్యవర్గాన్ని విస్తరించారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా నగిశెట్టి చంద్రమౌళి, అసోసియేట్ అధ్యక్షుడిగా సదానందం, ప్రధాన కార్యదర్శిగా బత్తుల రమేష్‌ను ఎన్నుకున్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కోచింగ్

రామగుండం నియోజకవర్గ నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో అండగా నిలిచేందుకు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సెంటర్ పోస్టర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కందుల సంధ్యారాణిని ప్రత్యేకంగా అభినందించారు. కోచింగ్ వివరాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు 9618195407 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం

మంథని నియోజకవర్గ పరిధిలోని సింగరేణి సెంటినరీ కాలనీలో పెరిక కుల సంఘం సభ్యులు రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించారు. కాలనీ అధ్యక్షుడు ఉగ్గె కుమార్‌తో పాటు కందుల సదయ్య, బత్తుల రమేష్, దుండే రవీందర్, బుద్దె ఉదయ్, చింతం కిరణ్, దొమ్మెటి రవీందర్, అంకతి నాగన్న, ఉగ్గె కొమురయ్య, ప్రవీణ్, నవీన్, బేగంపేట ఉపసర్పంచ్ సందేల రేణుక-కుమార్, కొట్టే భూమన్న, బుద్దె శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కరీంనగర్ జిల్లా సంఘం అధ్యక్షుడు గాండ్ల చంద్రశేఖర్, కార్యదర్శి బసవ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చేరువలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు





- గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): రైతుల సంక్షేమమే లక్ష్యంగా గ్రామగ్రామానికీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గద్దలపల్లి, బిట్టుపల్లి కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే మంథని మునిసిపల్ పరిధిలోని గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగులూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ ప్రారంభించగా, ఖానాపూర్, ఎక్లాస్ పూర్, గోపాల్ పూర్, చిన్నఓదాల, కన్నాల, నాగారం ,గుంజపడుగు, సిరిపురం కేంద్రాలను సర్పంచులు సంగెం అరుణ–గట్టయ్య, బొడ్డు రజిత– శ్రీనివాస్, తొంబురపు సుజాత – తిరుపతి, మేడ రాజయ్య, నాగుల శారద– రాజయ్య, గుడిసె గట్టయ్య, బెల్లంకొండ శ్రీదేవి– సత్యనారాయణ రెడ్డి, దండవేన సంధ్య– బానేష్, గోదారి లక్ష్మి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని తెలిపారు.

సుదూర ప్రాంతాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించేందుకు రవాణా ఖర్చులు భారంగా మారడంతో పాటు, రైతులు తమ విలువైన సమయాన్ని కొనుగోలు కేంద్రాల వద్దే గడపాల్సి వచ్చేదని అన్నారు. రైతుల కష్టాలను గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో, అప్పటి పౌరసరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రతి గ్రామంలో రైతులకు చేరువగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ఈసారి పొలాల్లోనే వ్యాపారులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఈసారి పెట్టిన పెట్టుబడికి తగినట్లుగా అత్యధిక మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రజాపాలనలో రైతులకు పంటకు మంచి ధర లభించి, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, ఉడుత మాధవి – పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, వ్యవసాయ అధికారి నవ్య, ఎఇఓ ప్రత్యూష, ఏఎంసి వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి ఐ మెంబర్ మంథని సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎరుకల స్రవంతి– రమేష్ బాబు, నూకల కమల్, కుర్ర లింగయ్య, పెంటరి రాజు, లైశెట్టి రాజు, ఎల్లంకి వంశీ, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఊదరి శంకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎక్కోటి అనంత రెడ్డి, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, మంథని సత్యనారాయణ, మూల పురుషోత్తం రెడ్డి, అక్కపాక సంపత్, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, పుట్ట శంకరయ్య, బొబ్బిలి శ్రీధర్, మంథని శ్రీనివాస్, దాసరి రమాదేవి, రాములు, రాం రాజశేకర్, ఉదరి శంకర్, లలిత వెంకట స్వామి, సత్యనారాయణ, మిటుకు రాంమూర్తి, పెరుగు సాయి తేజ, బాస అశోక్, గుంజ సత్యనారాయణ, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, తమ్మిశెట్టి సతీష్, నాగరాజు, కొప్పుల రాజయ్య, సుదాటి మొగిలి, మోతుకు స్వప్న, ఉదరి లచ్చయ్య, ఇసంపల్లి లక్ష్మీనారాయణ, గోదారి మహేందర్, అధికారులు, రైతు సంఘం నాయకులు, హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

లిడ్ క్యాప్ భూములను కాపాడండి

- ఎమ్మెల్యే కవ్వంపల్లిని కోరిన మంద కృష్ణ మాదిగ



తిమ్మాపూర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి): – గచ్చిబౌలి రాయదుర్గంలో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆరున్నర ఎకరాల లిడ్ క్యాప్ భూముల కేటాయింపును వెంటనే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ గచ్చిబౌలిలో అత్యంత విలువైన లిడ్ క్యాప్ భూములను యూనిటీమాల్‌కు కేటాయించడం అన్యాయమన్నారు. ఎస్సీ సామాజికవర్గాలకు చెందిన వ్యాపారులకు తగిన అవకాశాలు కల్పించని యూనిటీ మాల్‌కు, ఎస్సీల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన లిడ్ క్యాప్ భూములను కేటాయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. యూనిటీ మాల్‌కు కేటాయించిన ఆరున్నర ఎకరాల భూములను భేషరతుగా వెనక్కి తీసుకోవాలని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా పెట్రోల్ బంక్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ కోసం ప్రభుత్వం కేటాయించిన మరో మూడున్నర ఎకరాల భూముల కేటాయింపులను కూడా రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మరే సామాజికవర్గానికి లేనివిధంగా ఎస్సీలకు ఉద్దేశించిన లిడ్ క్యాప్ కార్పొరేషన్ వేలాది ఎకరాల భూములను కలిగి ఉందని తెలిపారు. దళితులకు చెందిన భూములను ఇతర సంస్థలకు కేటాయించే విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. ప్రభుత్వమే చర్మ పరిశ్రమకు సంబంధించిన వివిధ విభాగాల్లో ఎస్సీలకు శిక్షణ ఇప్పించి, నైపుణ్యం సాధించిన వారితో పరిశ్రమలు స్థాపించేలా ప్రోత్సహించాలని కోరారు. లిడ్ క్యాప్ కార్పొరేషన్‌కు నూతన పాలకవర్గాన్ని కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగతోపాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవిందు నరేష్‌మాదిగ,ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి మాదిగ, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ,సీనియర్ నాయకులు బోయిని కొమురన్న, జాతీయ నాయకుడు బొర్రా బిక్షపతి మాదిగ, కనకం అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పాఠాలు చెప్పాలా? కోతులను తరుమాలా?





- బావుసాయిపేట ప్రభుత్వ పాఠశాలలో కోతుల బెడద..
- కోతుల నుంచి విద్యార్థులకు రక్షణ కల్పించాలి – ఉపసర్పంచ్ తిక్కల నవీన్

కోనరావుపేట, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. గత కొన్ని నెలలుగా కోతుల సంచారం అధికం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపసర్పంచ్ తిక్కల నవీన్ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాఠశాల ఆవరణలోని చెట్ల కొమ్మలు విపరీతంగా పెరిగి తరగతి గదుల కిటికీల వరకు విస్తరించడంతో కోతులు చెట్ల నుంచి నేరుగా తరగతి గదుల్లోకి ప్రవేశిస్తున్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, ప్రశాంతంగా చదువుకునే వాతావరణం లేకుండా పోతోందని పేర్కొన్నారు. కోతులు తరచూ తరగతి గదుల్లోకి చొరబడుతుండటంతో ఉపాధ్యాయులు విద్యాబోధనను పక్కనపెట్టి వాటిని వెళ్లగొట్టడానికే సమయం కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కోతుల బెడద కారణంగా విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని,తమ పిల్లలను పాఠశాలకు పంపేందుకు కూడా కొందరు తల్లిదండ్రులు వెనుకాడుతున్నారని తెలిపారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా, వారి భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. పాఠశాల ఆవరణలో కిటికీల వరకు పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు, కోతుల బెడదను శాశ్వతంగా నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు సురక్షితమైన విద్యావాతావరణం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ,నవంబర్,16:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 60 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 40 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు.ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, వారి కష్టాల్లో భాగస్వామి అవుతోందన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు.

ప్రజావాణికి 8 ఫిర్యాదులు

- రెండు మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎంపీడీవో లచ్చాలు



ముస్తాబాద్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి): ముస్తాబాద్ మండల ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 8 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. సోమవారం ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.ప్రజావాణికి అందిన ఫిర్యాదుల్లో తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించినవి 3, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి 3, ఏపీఓకు 1, ఏపీఎంకు 1 చొప్పున మొత్తం 8 ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో వెల్లడించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, వాటిని పరిశీలించి రెండు మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలపై ఫిర్యాదులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫారూక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగసముద్రం, జక్కుల చెరువు నీటితో సాగునీరు అందించాలి



ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజు స్థానికి ఎమ్మెల్యే కేటీఆర్ కి బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగసముద్రం, జక్కుల చెరువు నీటి ద్వారా వ్యవసాయభూములకు సాగునీరు అందించాలని కోరుతూ కేటీఆర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించి పంటలను కాపాడాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని కేటీఆర్ గారిని సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి కోరారు .

పల్లిమక్త దుర్గమ్మ ఆలయంలో చోరీ..

- హుండీ తాళం పగలగొట్టి నగదు అపహరణ



కోనరావుపేట,నవంబర్. 16(ప్రజా జ్యోతి)కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీ తాళాన్ని పగలగొట్టి అందులో ఉన్న నగదును అపహరించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ రోజు ఆలయానికి వెళ్లిన సమయంలో హుండీ తాళం పగలగొట్టి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే గ్రామస్థులకు సమాచారం అందించారు. అనంతరం ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టి, చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలోని ఆలయంలో చోరీ జరగడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులది కీలక పాత్ర
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కష్టాలు, సమస్యలు తనకు తెలుసని, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని అన్నారు. రెండుసార్లు శాసనసభ్యుడిగా ప్రజల మద్దతుతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టానని, విమర్శలకు అభివృద్ధి పనులే సమాధానమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చింతకుంట సాయి కుమార్ మాట్లాడుతూ రాయికల్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, సొంత ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర పౌర సమాచార శాఖ మంత్రి, ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థల కొరత ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు సీనియర్, యువ పాత్రికేయులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, గౌరవ అధ్యక్షుడు సయ్యద్ రసూల్, సీనియర్ పాత్రికేయులు గుర్రాల వేణు, నాగమల్ల శ్రీకర్, ఎండీ ముజాఫర్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్, యాచమనేని కిరణ్ రావు, సంయుక్త కార్యదర్శి తిరుమల శంకరయ్య, నాగిరెడ్డి పటేల్ నరేందర్, మచ్చ శేఖర్, రఘుపతి, గంగాధరి సురేష్, వాసం లింబాద్రి, తీగుళ్ళ గోపి ఎద్దండి జితేందర్, మాలావత్ వెంకటేష్, అనుపురం లింబాద్రి గౌడ్, చెలిమెల మల్లేశం, గంట్యాల ప్రవీణ్, ఎనుగంటి రాజు, గట్టుపల్లి నరేష్, కోమటి రెడ్డి కృష్ణారెడ్డి, కొండ కళ్యాణ్, గన్న వరం గంగాధర్, బెక్కం సుధాకర్, ఇర్ఫాన్, నాయకులు కోల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు వాసం రాజేందర్, గన్నె రాజారెడ్డి, మోర హన్మండ్లు, మున్ను కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా ప్రజల ముందుంచే జర్నలిస్టుల సేవలు అమోఘం

► బి. సీ సాధికారిత రాష్ట్ర కార్య దర్శి.పొలాస నరేందర్

వేములవాడ, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): సమాజంలో దాగి ఉన్న నిజాలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పత్రికా రంగం మరింత అభివృద్ధి చెందాలని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర కార్యదర్శి పొలాస నరేందర్ ఆకాంక్షించారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని జర్నలిస్టు మిత్రులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, ఎలాంటి స్వార్థం లేకుండా నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు వార్తలను చేరవేస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచుతూ, సమాజంలోని మంచి చెడులను ఎత్తిచూపడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అక్షరాల ద్వారా ఆలోచనలను రేకెత్తిస్తూ, వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి పత్రికా రంగానికే ఉందన్నారు. ప్రజలకు సరైన సమాచారం అందించడంతో పాటు సమాజానికి దిశానిర్దేశం చేయడంలో పత్రికలు, విలేఖరుల పాత్ర ఎంతో అమూల్యమైనదని తెలిపారు. జర్నలిస్టు వృత్తిలో ఎన్నో సవాళ్లు, ఒత్తిళ్లు, ప్రమాదాలు ఎదురవుతున్నప్పటికీ వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొంటూ వృత్తి ధర్మానికి కట్టుబడి పనిచేస్తున్న మీడియా ప్రతినిధుల సేవలను అభినందించారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, తమ కలంతో సమాజంలోని సమస్యలను వెలుగులోకి తెస్తున్న ప్రతి పాత్రికేయ మిత్రులకి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పొలాస నరేందర్ పేర్కొన్నారు.

ఉపాధి హామీ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ రేవతి నాగరాజు



ధర్మారం, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండలం చామనపల్లి గ్రామ శివారులోని జెండాగుట్ట వద్ద సోమవారం వి.బి.జి. రామ్ జీ (ఉపాధి హామీ) పథకంలో భాగంగా చేపట్టనున్న పనులను గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ప్రారంభించారు. ఏడు పంపుల ప్రాంతంలోని మైసమ్మ గుట్ట సమీపంలో పనులకు ఆమె శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు స్థానికంగానే పని అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామంలో ఉపాధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవిత సతీష్‌రెడ్డి,రాపెల్లి శ్రీకాంత్,నిట్టు లక్ష్మి రాయలింగు, తిగుళ్ల రవళి కిరణ్, దాసరి సాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుందరగిరి చందు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి..

- రైతులతో కలిసి ఆందోళనకు దిగుతాం
- : బీజేపీ నాయకుల హెచ్చరిక



రాయికల్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి) మండలంలో వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ప్రారంభించకపోవడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని కోరుతూ సోమవారం మండల ప్రజావాణిలో ఎంపీడీవో చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏడు రకాల సన్నధాన్యాల సాగును ప్రోత్సహించినా ఇప్పటివరకు కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర మద్దతు ధర రూ.2,460కు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ కలిపి క్వింటాలుకు రూ.2,960 చెల్లించాల్సి ఉందన్నారు. కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు క్వింటాలుకు రూ.500 నుంచి రూ.600 వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ప్రారంభించకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మచ్చ నారాయణ, జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యంరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు ఆకుల మహేష్, కుర్మా మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు వట్టిమల్ల శ్రీనివాస్, కూనరపు భూమేష్, ఉడుత రవీందర్, కాదర్ల శ్రీనివాస్, అల్లే నర్సయ్య, సుంకిశాల సత్య, కౌన్సిలర్లు తోపరపు ప్రశాంతి, సురేష్, వేముల రాము, గంగాధర్ నాయక్, బన్న సంజీవ్, కంటే భూమేష్, మండల ప్రవీణ్, మహిపాల్ రెడ్డి, భీమలింగం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీని పర్యవేక్షించిన ఆలయ ఈవో డీఈవో



వేములవాడ,నవంబర్,16:ప్రజాజ్యోతి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి , డీఈఓ శ్రీ ప్రతాప నవీన్ కుమార్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఉద్యోగులకు ప్రత్యేక డ్యూటీలు కేటాయించారు. ఈ సందర్భంగా వారు కోడె క్యూలైన్లు, ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం, అతి శీఘ్రదర్శనం క్యూలైన్లతో పాటు ఉచిత తాగునీటి వసతి, కార్తీక దీపాలు వెలిగించే ప్రదేశం, కోడె కట్టే స్తంభం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే, ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాల్లో శానిటేషన్ (పారిశుభ్రత) పనులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణలో వారి వెంట ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు, వేద పండితులు ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపుపై కాంగ్రెస్ మాట తప్పింది : కొప్పుల ఈశ్వర్

- మూడేళ్లయినా పెన్షన్ హామీ అమలు కాలేదు



ధర్మారం, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ధర్మారం మండల పర్యటనలో భాగంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 43 లక్షల మందికి వివిధ రకాల ఆసరా పెన్షన్లు అందించామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.2 వేల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని మండిపడ్డారు. కొత్త పెన్షన్ల పేరుతో ప్రజలకు మళ్లీ ఆశలు కల్పిస్తూ మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికుల నుంచి వెంటనే దరఖాస్తులు స్వీకరించి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులకు రూ.6 వేలు, ఇతర అర్హులైన పెన్షనర్లకు రూ.4 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, రాసూరి శ్రీధర్, బుచ్చిరెడ్డి, పుస్కూరి రామారావు, రాంబాబు, కూరపాటి శ్రీనివాస్, ఎగ్గెల స్వామి, ఆవుల శ్రీనివాస్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అలరించిన మ్యాజిక్ షో



గోదావరిఖని, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) : గోదావరిఖని సింగరేణి హైస్కూల్, సెక్టార్-2లో ప్రత్యేక మ్యాజిక్ షో అలరించింది.గోదావరిఖనికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు, వెంట్రిలాక్విస్ట్ మ్యాజిక్ రాజా,8ఇంక్లైన్ కాలనీకి చెందిన ప్రముఖ మెజీషియన్ శశి తమ అద్భుతమైన ఇంద్రజాల ప్రదర్శనలు,మాట్లాడే బొమ్మల విన్యాసాలతో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కారెస్పాండెంట్ రెడ్డిమల్ల తిరుపతి మాట్లాడుతూ చదువుతో పాటు సృజనాత్మకత,నైపుణ్యాలు,నూతన విషయాలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థుల సంతోషం,సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఇలాంటి వినోదాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని,ఆసక్తిని పెంపొందిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ హెడ్‌మిస్ట్రెస్ ఆర్.విక్టోరియా పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ పెన్షన్ పథకం అమలు చేయాలి!

- జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతిపత్రం
- 57 ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు వృద్ధాప్య పెన్షన్ తరహాలో ఆర్థిక భరోసా కల్పించాలి
- విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు నష్టపరిహారంతో పాటు కుటుంబ పెన్షన్ ఇవ్వాలి
- పిల్లలకు విద్యా సంస్థల్లో రాయితీలు కల్పించాలి : ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 16 ప్రజాజ్యోతి: రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ పెన్షన్ పథకం అమలు చేయాలని జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లి జిల్లా లోని వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు సంతకాల సేకరణ చేపట్టి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. తెలుగు ప్రభ దినపత్రిక యాజమాన్యం ప్రతిపాదించిన 'పెన్నుకు పెన్షన్' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు సామాజిక భద్రత కల్పించాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయాలు సేకరిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపించేలా కలెక్టర్ల ద్వారా వినతిపత్రాలు అందజేస్తున్నారు. 57 సంవత్సరాలు దాటిన సీనియర్ జర్నలిస్టులకు వృద్ధాప్య పెన్షన్ తరహాలో నెలవారీ ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై మరణిస్తే వారి కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించడంతో పాటు కుటుంబ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలుగు ప్రభ పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ బండెల రాజశేఖర్ మాట్లాడుతూ.. వయసు పైబడిన జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వృత్తిలో కొనసాగలేని పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారంగా మారుతోందని అన్నారు. 57 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులను గుర్తించి వృద్ధులకు అందిస్తున్న తరహాలోనే పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై వికలాంగులైన, అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన జర్నలిస్టులకు కూడా తగిన పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలుగు ప్రభ దినపత్రిక చేపట్టిన ఈ నినాదాన్ని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలిచి, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన అన్ని జర్నలిస్టు సంఘాల నాయకులకు, సీనియర్ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్, డీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్, డీజేఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దారమధు, టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేష్, సీనియర్ జర్నలిస్ట్ సబీర్ భాష, జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు షకీల్, నినాదం స్టాఫ్ రిపోర్టర్ ఈ. వెంకటేష్, సీవీఆర్ రిపోర్టర్, తెలుగు ప్రభ రామగుండం ఆర్‌సీ ఇన్‌చార్జి సిరిమల మధు, మంథని ఆర్‌సీ ప్రతినిధి కంది కృష్ణారెడ్డి, పెద్దపల్లి ఆర్‌సీ ఇన్‌చార్జి సురేష్, సీనియర్ జర్నలిస్ట్ దొమ్మేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి సంతకాల ద్వారా మద్దతు తెలిపిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ కట్ట నరేంద్ర చారి, టీయూడబ్ల్యూజేఎ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. అశోక్, ఐజేయూ 143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంతర్ ప్రకాష్, డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి బెజ్జంకి నరేష్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కల్లూరి రాజు, జిల్లా అధ్యక్షుడు ఎన్నంపల్లి శ్రీనివాస్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు ఆరెల్లి మల్లేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరి తిరుపతి, సాక్షి సీనియర్ ఫోటోగ్రాఫర్ సతీష్ రెడ్డి, ఈనాడు సీనియర్ ఫోటోగ్రాఫర్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయకుమార్ తదితరులు ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ క్రయవిక్రయాలపై కేస్ స్టడీ



జమ్మికుంట, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాల విధానంపై లయోలా కాలేజీ, అల్వాల్, సికింద్రాబాద్‌కు చెందిన విద్యార్థులు కేస్ స్టడీ నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంటలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించి, మార్కెట్‌లో జరిగే క్రయ విక్రయాల విధానం, రైతుల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, విక్రయాల నిర్వహణ తదితర అంశాలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యకలాపాలు, రైతులకు అందించే సేవలు, మార్కెట్ నిర్వహణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న–సదానందం, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్మశాన వాటికల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



సుల్తానాబాద్, నవంబర్ 16(ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6, 7వ వార్డులలో ఉన్న స్మశాన వాటికల్లో నీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కౌన్సిలర్లు భాకం సాయికిరణ్ యాదవ్, ఉట్ల వరప్రదీప్ చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాలతో రూ.2 లక్షల వ్యయంతో రెండు బోర్‌వెల్‌లను పునరుద్ధరించారు. సోమవారం చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్లతో కలిసి బోర్‌వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 6, 7వ వార్డుల్లో మిగిలిన సమస్యలను సైతం త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ స్మశాన వాటిక బోర్‌వెల్‌కు రూ.లక్ష, శాంతినగర్ బోర్‌వెల్‌కు రూ.లక్ష చొప్పున ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు న్యాతరి ప్రభాకర్, ఆరేపల్లి ఇలారావు, న్యాతరి శ్రీనివాస్, న్యాతరి దేవేందర్ కుమార్, ఆరేపల్లి హేమన్‌రాజ్, న్యాతరి దుర్గయ్య, తాళ్లపల్లి ఎల్లయ్య, మహంకాళి శంకరయ్య తదితరులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 22న హైదరాబాద్‌లో ఐ వై ఎం మహాసభలు



గోదావరిఖని, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ నెల 22న ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ (ఐ వై ఎం) రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ ప్రతినిధి సయ్యద్ అబ్దుల్లా హుస్సేన్, జమాతె ఇస్లామీ హింద్ గోదావరిఖని ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యువతలో చైతన్యం, సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యంగా ఈ సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి యువకులు, కార్యకర్తలు, సభ్యులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు చెప్పారు. యువతలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం, దేశం పట్ల బాధ్యతను పెంపొందించడంతో పాటు సమాజ నిర్మాణంలో యువత క్రియాశీలక పాత్ర పోషించేలా ప్రోత్సహించడం ఈ మహాసభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు అనంతరం మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. విలేకరుల ఈ సమావేశంలో ఐవైఎం కన్వీనర్, షేక్ మజహరుద్దీన్, కో–కన్వీనర్ ఖాజా మజహరుద్దీన్, జమాతె ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఫయాజుద్దీన్, నాయకులు ముస్తఫా, అఫ్రోజ్, అక్బర్, మెహరాజ్, అర్కాన్, ముతఫికీన్, అమీర్–ఎ–ముఖామీ, మావీనీన్ కోరారు. ఐ వై ఎం గోదావరిఖని అడ్హాక్ కమిటీ ప్రతినిధులు మజహరుద్దీన్, ఉజేర్, యాసర్ అరాఫత్, రెహాజుద్దీన్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్మించిన చర్చి పై చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన రాఘవపట్నం యువకులు



గొల్లపల్లి నవంబర్ 16 ప్రజాజ్యోతి గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ని ఎస్సీ కాలనీలో అనుమతి లేకుండా నిర్మాణం చేసిన చర్చిని తొలగించాలని గ్రామ యువకులు తహసీల్దార్ సర్పంచ్ ఎంపీడీఓ లకు



సోమవారం వినతిపత్రం అందజేశారు ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా నిర్మాణం చేశారని అలాగే అటు నిర్మాణ పనులకు కూడా గ్రామపంచాయతీ అనుమతి తీసుకోలేదని నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ మతం స్వీకరిస్తున్న వారు క్రైస్తవులుగా సర్టిఫికెట్ తీసుకోవాలని అప్పుడే చర్చిలో ప్రార్థనలకు వెళ్లాలని పేర్కొన్నారు అమాయక ప్రజలను మభ్యపెడుతూ క్రైస్తవ మతస్తులు తమ తమ మతంలోకి చేర్చుకుంటున్నారని ప్రజలను మభ్యపెడుతూ పాస్టర్లు తమ పబ్బం గడుపు కోవడానికి మతాలు మారుస్తున్నారని విమర్శించారు మతమారాలనుకుంటే ముందుగా క్రైస్తవ మతం సంబంధించిన సర్టిఫికెట్ పొందాలని పేర్కొన్నారు రాఘవపట్నం గ్రామంలో నిర్మించిన చర్చిపై తహసీల్దార్ ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా అన్నప్రాసన కార్యక్రమం

- అజ్మీరా తండాలో వేడుకగా నిర్వహణ.. పాల్గొన్న సర్పంచ్, గర్భిణులు, బాలింతలు



కోనరావుపేట, నవంబర్. 16(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలంలోని అజ్మీరా తండా గ్రామంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అజ్మీరా జయరాం ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా జయరాం మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలలో పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని, పిల్లలకు నిర్ణీత వయస్సు వచ్చినతర్వాత తల్లిపాలతో పాటు అదనపు పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.

చిన్నారుల ప్రాణాలకు ముప్పు..

- బడిపక్కనే బోర్ వెల్ రీఛార్జి గుంత..
- అధికారుల పర్యవేక్షణ ఏది?
- వారం గడుస్తున్నా పూర్తికాని పనులు.. రక్షణ చర్యలు కరువు





మల్లాపూర్, నవంబర్ 16, ప్రజాజ్యోతి మండలంలోని కుస్తాపూర్ ప్రాథమిక పాఠశాల పక్కనే బోర్ వెల్ రీఛార్జి కోసం ఏర్పాటు చేస్తున్న గుంత చిన్నారుల భద్రతకు ముప్పుగా మారింది. వారం రోజులు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడం, గుంతకు ఎలాంటి రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం ఆందోళన కలిగిస్తోంది. నిత్యం పాఠశాలకు వచ్చే విద్యార్థులు, అటుగా వెళ్లే గ్రామస్తులు ప్రమాదం అంచున ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.పాఠశాల పక్కనే ఇంతటి ప్రమాదకర పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కనీస పర్యవేక్షణ చేపట్టకపోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులు చేపట్టడం ఎంత ముఖ్యమో, వాటి వద్ద భద్రతా చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని స్థానికులు పేర్కొంటున్నారు.వారం రోజులుగా పనులు అసంపూర్తిగా ఉండటానికి కారణా లేంటి? పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామస్తులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయడంతో పాటు గుంత చుట్టూ రక్షణ చర్యలు చేపట్టి విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థి ఆవిష్కరణకు ఎంపీ ఆర్థిక చేయూత!

- మహిళల ఆత్మరక్షణకు స్టన్‌గన్ రూపొందించిన వెంకటేష్‌కు రూ.25 వేల సాయం



ఎండపల్లి, నవంబర్ 16, ప్రజా జ్యోతి ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని, ఉన్నత విద్యతోపాటు నైపుణ్యాలను నిరూపించుకునే విద్యార్థులకు అండగా ఉంటానని ఇచ్చినమాటను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిలబెట్టుకున్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నిరుపేద విద్యార్థి, ఇన్నోవేటర్ మనుపాటి వెంకటేష్‌కు రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు.రెండు రోజుల క్రితం పాఠశాలలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెంచీల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు.మహిళల ఆత్మరక్షణ కోసం వెంకటేష్ రూపొందించిన వినూత్న స్టన్‌గన్ పరికరాన్ని ప్రదర్శించగా, ఎంపీ అతడి ప్రతిభను అభినందించారు. ఆవిష్కరణను మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా గ్రామస్థుల చేతుల మీదుగా రూ.25 వేల నగదు ప్రోత్సాహకాన్ని విద్యార్థికి అందజేశారు.ఇలాంటి వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకొచ్చే విద్యార్థులకు కాకా గ్రోత్ ఫండ్ అండగా ఉంటుందని ఎంపీ తెలిపారు. ప్రతిభావంతులు తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావడానికి ఫండ్‌ను సంప్రదించాలని సూచించారు. విద్యార్థిని ప్రోత్సహించిన ఎంపీకి పాఠశాల ప్రిన్సిపాల్ సందీప్‌రాజ్, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత

- నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు



జగిత్యాల, నవంబర్ 16, ప్రజా జ్యోతి ప్రతి అర్హులైన కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. నవంబర్ 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు కానుందని వెల్లడించారు.జగిత్యాల జిల్లాలో 2,83,458 కుటుంబాలను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలోని 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 481 శిబిర కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని స్పష్టం చేశారు.నమోదు సమయంలో బీమాదారుని ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నంబర్లు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, నామినీ వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రతి నాలుగు శిబిరాలకు ఒక పర్యవేక్షకుడి చొప్పున జిల్లాలో 121 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు.నవంబర్ 17, 18 తేదీల్లో అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో దండోరా చాటింపు ద్వారా ప్రచారం నిర్వహించి, ఇంటింటికీ పథకం వివరాలు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ శిబిరం నుంచి వెనక్కి పంపించరాదని, ఆహార భద్రత కార్డు లేని కుటుంబాలకు సైతం కొత్తగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

సింగసముద్రం, జక్కుల చెరువు నీటితో సాగునీరు అందించాలి

ఎల్లారెడ్డిపేట నవంబర్ 16(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగసముద్రం, జక్కుల చెరువు నీటి ద్వారా వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించి పంటలను కాపాడాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ని కోరారు.రైతుల ప్రయోజనాల కోసం ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

అనంతారం రాధాకృష్ణ భక్త కళా బృందానికి టిటిడి తరుపున గుర్తింపు కార్డ్ ల అందజేత



ఇల్లంతకుంటనవంబర్16(ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామ రాధాకృష్ణభక్త కళా బృందానికి జానపద వృత్తి కళాకారుల సంఘం టిటిడి తరుపున గుర్తింపు కార్డ్ లను అందజేశారు.ఈ సందర్భంగా టిటిడికళాకారుల బృందం వారు సోమవారం రోజు గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం లో కళాకారుల ప్రతిభ కు గుర్తింపు గా టిటిడి తరుపున కార్డ్స్ ను అందజేసి ప్రశంసించినారు ఈ కార్యక్రమం లో కళాబృందం సభ్యులు వికృతి రవీందర్, గరిగే లక్ష్మన్,సత్యనారాయణ, చంద్రమౌళి, దారవేణి మల్లేశం,బాధ బాలయ్య, దారవేణి దేవయ్య, మహిళా కళాకారులూ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి





మల్యాల,నవంబర్ 16, ప్రజా జ్యోతి: మల్యాల మండలం నూకపల్లి శివారు (మల్యాల ఎక్స్ రోడ్)వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.మద్దుట్ల గ్రామానికి చెందిన నడిపి మల్లయ్య (65)రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రుడిని గమనించి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వారు ముత్యంపేట గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడ ఉన్న షాపింగ్ మాల్ లోని వీడియో ఆధారంగా దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

ప్రజావాణికి మూడు అర్జీలే!

- రెవెన్యూకు రెండు.. ఇందిరమ్మ ఇళ్లకు ఒకటి
- అర్జీలను సత్వరం పరిష్కరించాలి.. అధికారులకు ఎంపీడీవో ఆదేశం



ఎండపల్లి, నవంబర్ 16, ప్రజా జ్యోతి ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు అర్జీలు అందాయి. సోమవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి.కృపాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒక అర్జీ స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీడీవో సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో వ్యవసాయ, పశుసంవర్ధక, విద్య, వైద్య, ఐసీడీఎస్, ఇరిగేషన్, అటవీ, విద్యుత్, సంక్షేమ, రెవెన్యూ, హౌసింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

కొడిమ్యాల, నవంబర్ 16,(ప్రజాజ్యోతి):మండలం నాచుపల్లి గ్రామంలోని వాసవి హైస్కూల్లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు బాలల దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా వివిధ వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్జీటీయూ ఆధ్వర్యంలో మండల స్థాయి పద్యపఠన పోటీలు

► ప్రథమ బహుమతి కొండాపూర్ విద్యార్థినికి.. ద్వితీయ స్థానం కట్లకుంట విద్యార్థినికి





మేడిపల్లి,నవంబర్ 16ప్రజాజ్యోతి బాలల దినోత్సవం సందర్భంగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్జీటీయూ) ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి పద్యపఠన పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని వివిధ శతక పద్యాలను చక్కగా ఆలపించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల్లో ఎంపీపీఎస్ కొండాపూర్ పాఠశాలకు చెందిన కుమారి న్యాలం విశ్వజ్ఞ పటేల్ ప్రథమ బహుమతి సాధించగా,ఎంపీపీఎస్ కట్లకుంట ఎస్సీ కాలనీ పాఠశాలకు చెందిన కుమారి బుయ్య క్రిస్టియాన ద్వితీయ బహుమతి, ఎంపీపీఎస్ మేడిపల్లి పాఠశాలకు చెందిన కుమారి దీపాలి తృతీయ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా విజేతలను నిర్వాహకులు అభినందించారు. విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తి పెంపొందించడంతో పాటు, వారిలోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్జీటీయూ అధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి రమేష్, ఎంఈఓ లక్ష్మీ నరసయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హమీద్, ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణి.. వినతులేవీ?

► కొడిమ్యాల ప్రజావాణికి అర్జీదారుల కరువు..

► ఒక్క వినతీ రాని వైనం!



కొడిమ్యాల, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కొడిమ్యాల మండలంలో వెలవెలబోయింది. సోమవారం ఎంపీడీవో స్వరూప అధ్యక్షతన మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజావాణి నిర్వహించగా ఒక్కటంటే ఒక్క వినతీ అందలేదు. ప్రజల నుంచి మొత్తం సున్నా అర్జీలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల్సిన ప్రజావాణికి అర్జీదారులు రాకపోవడం విస్మయం కలిగిస్తోంది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంపై గ్రామస్థాయిలో ఎంతమందికి అవగాహన ఉంది? ప్రజలకు సమాచారం చేరవేస్తున్నారా? సమస్యలు ఉన్నప్పటికీ ప్రజలు ఎందుకు రావడం లేదు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రామాల్లో ప్రజావాణి కార్యక్రమంపై సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని పలువురు కోరుతున్నారు.

మేడిపల్లిలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

♦ సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టుల నిరంతర కృషి అభినందనీయం: ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దయాకర్



మేడిపల్లి,నవంబర్ 16ప్రజాజ్యోతి ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏదులాపురం దయాకర్ మాట్లాడుతూ.. 1966 నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు కావడంతో ఈ రోజును జాతీయ పత్రికా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ప్రెస్ కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా నిలుస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తూ, వాస్తవాలను ప్రజలకు చేరవేస్తోందన్నారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా జర్నలిస్టులు నిస్వార్థంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మామిడి అంజనేయులు, నీలగిరి ప్రవీణ్ రావు, ప్రధాన కార్యదర్శి దుమాల ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎండీ రహీం,కోశాధికారి అందే అశోక్,సభ్యులు చింతకింది లక్ష్మీపతి, ఎండీ రఫీ, చిరుమల్ల వజ్రలింగం,పల్లికొండ సాయి,జంగిలి గంగానర్సయ్య,దుమాల అనిల్ కుమార్, మాదం మహేష్, చిరంజీవి, మెట్టు ప్రకాష్, దుమాల ఆనంద్, అందే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు స్థలం, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి: పత్తిపాక వెంకటేష్



ఎండపల్లి, నవంబర్ 16 ,ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పార్టీలకు అతీతంగా పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి రెండు గుంటల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఉద్యమకారుడు పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అక్షరాయుధాలతో ప్రజల్లో చైతన్యం నింపారని కొనియాడారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చొరవతో ధర్మపురి నియోజకవర్గం నుంచి స్థలాల కేటాయింపు ప్రారంభించాలని కోరారు. ఉద్యమకారుల కాలనీకి 'తెలంగాణ ఉద్యమకారుల కాలనీ'గా, పాత్రికేయుల నివాస ప్రాంతానికి 'జర్నలిస్టు కాలనీ'గా పేరు పెట్టాలని సూచించారు. జగిత్యాల, పెద్దపల్లి జిల్లాతో పాటు తెలంగాణలో ఉన్న అర్హులైన ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొడిమ్యాల, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): మండలంలోని గంగాధరాంతండా,సూరంపేట, కోనాపూర్ గ్రామాల్లో సెర్ప్ (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయా గ్రామాల సర్పంచులు,అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప,డిప్యూటీ తహసీల్దార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగభూషన్ రెడ్డి, ఏపీఎం మల్లేశం, సీసీలు వీర కుమార్, కమల, మంగ,సర్పంచులు వినోద్ నాయక్, గంగవ్వ,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై పోలీసుల ఉక్కుపాదం!

• డాగ్ స్క్వాడ్‌తో రాజారాంపల్లిలో పలు షాపుల్లో విస్తృత తనిఖీలు,



ఎండపల్లి, నవంబర్ 16, ప్రజాజ్యోతి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో ధర్మపురి సీఐ ఎ. రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్‌కుమార్ డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి మండలం లోని రాజారాంపల్లిలో తనిఖీలు చేపట్టారు.గ్రామంలోని వివేకానంద కూడలి పరిసరాల్లో కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్‌షాపులు, బస్టాండు తదితర ప్రాంతాల్లో గంజాయి, ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా కుటుంబ, సామాజిక జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఆకస్మిక తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు



కొడిమ్యాల,నవంబర్ 16 (ప్రజాజ్యోతి): మండలకేంద్రంలోని డబ్ల్యూజేఐ ప్రెస్ క్లబ్‌లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల బాధ్యతలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డబ్ల్యూజేఐ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూర్ల రమేష్, ఉపాధ్యక్షుడు గుండు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బర్ల నరేష్, సభ్యులు కోలా గవాస్కర్, మహమ్మద్ షాదుల్లా, మహమ్మద్ షదత్ ఆలీ,లింగంపెల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం పోలీసులకు సమాచార కమిషన్ నోటీసులు

• సీసీ కెమెరాల దృశ్యాలపై రెండోసారి విచారణకు ఆదేశాలు



బుగ్గారం, నవంబరు 16 (ప్రజాజ్యోతి): సమాచార హక్కు చట్టం కింద కోరిన సీసీ కెమెరాల దృశ్యాలు అందించని వ్యవహారంలో బుగ్గారం పోలీసులకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 17న ఉదయం 11 గంటలకు సంబంధిత సమాచారంతో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఈ విషయాన్ని సీనియర్ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి సోమవారం వెల్లడించారు. 2022 మే 1న బుగ్గారం పోలీస్‌స్టేషన్‌లో తనపై దాడి జరిగిందని, ఈ ఘటనపై అప్పటి ఎస్సై గుడికందుల సందీప్ ఐదుగురిపై కేసు నమోదు చేశారని గంగారెడ్డి తెలిపారు. ఆ ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల దృశ్యాల కోసం సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ సమాచారం అందలేదన్నారు. మొదటి అప్పీలు చేసినా ఫలితం లేకపోవడంతో సమాచార కమిషన్‌ను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. గత విచారణలో నాలుగు రోజుల్లో ఫుటేజీ అందిస్తామని ఎస్సై గోనగాటి సతీష్ హామీ ఇచ్చినా అమలు చేయలేదని ఆరోపించారు. గతంలో విధులు నిర్వహించిన ఎస్సైలు గుడికందుల సందీప్, తీగల అశోక్‌ల వ్యవహారంపైనా ఆయన ఆరోపణలు చేశారు. ఈ నెల 17న జరిగే విచారణలో కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.